## క్లుప్తంగా

### కంటి వైద్యశిబిరం



మాట్లాడుతున్న వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. మొత్తం 70 మందికి కంటి పరీక్షలు చేసి 36 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గూడూరు మోహన్‌దాస్, కార్యదర్శి గూడూరు రాజగోపాల్, కోశాధికారి వేణుగోపాలాచార్యులు, క్యాంపు దాత పల్లెం వేణుగోపాల్, లయన్స్‌క్లబ్ సభ్యులు గోసే రాధాకృష్ణ, సాగా రాధాకృష్ణ, వట్టి శివ ప్రసాద్, కొత్తపాలెం వెంకటేష్‌కుమార్, పుట్లూరు నరసింహులు, నాగేంద్ర, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

బత్తలపల్లి: గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఆదివారం వేల్పుమడుగు, పోట్లమర్రి గ్రామాల్లో తమ సిబ్బందితో కలిసి ఆయన కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గొడవలు, బెదిరింపులకు దిగడం ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. అనంతరం రౌడీ షీటర్లకు, గత కేసుల్లో నిందితులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఏఎస్‌ఐలు తిరుపాలు, సోమశేఖర్‌మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

### డాక్టర్ సుధాకర్‌రెడ్డికి సన్మానం



డాక్టర్ సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

కదిరి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇన్‌చార్జ్ చైర్మన్ డా.జీవీ సుధాకర్‌రెడ్డిని ఆదివారం పలువురు ఆయనను కదిరిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఎంతో ఉన్నతమైన పదవిలో కదిరి వాసి ఉండటం ఈ ప్రాంతానికే కాక జిల్లా ప్రజలందరికీ గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఐదేళ్లలో ఏపీపీఎస్సీ ద్వారా వివిధ ఉద్యోగాలకు నిర్వహించిన పరీక్షలన్నీ చాలా పకడ్బందీగా జరిగాయని, ఎక్కడా చిన్న ఆరోపణ కూడా రాలేదన్నారు. ఈ విషయం ఇటీవల న్యాయస్థానం కూడా పేర్కొందని ఆయన గుర్తు చేశారు. డాక్టర్ జీవీని సన్మానించిన వారిలో ఎస్కేయూ పాలకమండలి సభ్యులు కొమ్ము విజయభాస్కర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత సీవీ క్రిష్ణమూర్తి, బీజేపీ నాయకులు వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు నచ్చు బాలక్రిష్ణ యాదవ్ ఉన్నారు.

### వైఎస్సార్‌సీపీని ఆదరించండి



ప్రచారం చేస్తున్న బీఎస్ దిల్షాద్ పర్వీన్

కదిరి టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో కదిరిలో హ్యాట్రిక్ కొడదామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సతీమణి బీ.ఎస్.దిల్షాద్ పర్వీన్ ప్రజలను కోరారు. ఆదివారం పట్టణంలోని 29, 30 వార్డుల్లో కౌన్సిలర్లు షబ్బీర్, కొలిమి జిలాన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. జగనన్న పాలనలో అర్హులదరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు మరోసారి జగనన్నను సీఎం చేసుకుందామన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించుకుందామని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగాదేవి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వేమల ఫర్హానా ఫయాజ్, పరికి సాధిక్ బాషా, నాయకులు తాజుద్దీన్, అల్తాఫ్, అరవేటి శాంతమ్మ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### ఓరువాయి పంచాయతీలో ప్రచారం



పల్లెవాండ్లపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

నల్లచెరువు: ఓరువాయి పంచాయతీలోని పల్లెవాండ్లపల్లి, బోడినేపల్లి, మారిశెట్టిపల్లి, మల్లిరెడ్డిపల్లి, ఓరువాయి, సానేవారిపల్లిలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బండ్రేవు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, బర్ర శివారెడ్డి, వెంకటరెడ్డి, ఆనంద్‌రెడ్డి, రామాంజి, ఆదినారాయణ, మౌలాళి తదితరులు పాల్గొన్నారు.

# వంచన టీడీపీది.. ఆచరణ వైఎస్సార్‌సీపీది

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కేతిరెడ్డి, బోయ శాంతమ్మ
- రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేయాలని అభ్యర్థన

బత్తలపల్లి: గత ఎన్నికల్లో జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల మనస్సులను గెలుచుకున్నారని, ప్రస్తుత ఎన్నికల తరుణంలో ఆ పథకాలకు సొమ్ము పెంచి తన నిబద్ధతను చాటుకున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బోయ శాంతమ్మ అన్నారు. చంద్రబాబులాగా ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి వంచించే నైజం జగనన్నది కాదని, చెప్పిందే చేస్తారన్నారు. ఇప్పటి వరకు ప్రజలకు పథకాలతో చేసిన మంచి, మేలును దృష్టిలో ఉంచుకుని మరోసారి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని వారు కోరారు. ఆదివారం మండలంలోని లింగారెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్మవరం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

**మోసం బాబు నైజం..**

ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజమని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బోయ శాంతమ్మ విమర్శించారు. ఎన్టీఆర్ కిలో బియ్యం రూ.2లకే ఇచ్చేవారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత కిలో బియ్యం రూ.5.80కు పెంచారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కిలో బియ్యం రూ.2కే ఇచ్చారన్నారు. చంద్రబాబు హయాంలో లబ్ధిదారుడు చనిపోతేగానీ ఇంకొకరికి కొత్త పింఛన్ ఇవ్వని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఏమి చేశాడో చూశామన్నారు. డ్వాక్రా మహిళలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఎక్కువ మేలు పొందారన్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే కేవలం ఆ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మాత్రమే పథకాలు ఇస్తామంటున్నారన్నారు. ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు గ్రామంలో మాజీ ఎంపీపీ గుర్రం వనజ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ, పూలు చల్లుకుంటూ వారికి ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. స్థానిక అంకాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కమతం ఈశ్వరయ్య, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, మాజీ సర్పంచు ముల్లగూరు సంజీవ, ఉపాధ్యక్షులు కోటి సురేష్‌కుమార్, స్థానిక నాయకులు గుర్రం నరసింహారెడ్డి, లోక్‌నాథరెడ్డి, జేసీబీ నారాయణస్వామి, వడ్డె సత్యప్ప, వడ్డె రామాంజనేయులు, బి.ఆదినారాయణ, గంగాధర, కాటమయ్య, ఈశ్వరయ్య, శివయ్య, ముదగ, బొంతల సోదరులు, ఎస్సీ సెల్ నాయకులు శ్రీనివాసులు, రఘు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బోయ శాంతమ్మకు గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

# జగనన్న ఎన్నికల మేనిఫెస్టో చరిత్రాత్మకం



26వ వార్డు టీడీపీ కుటుంబాలను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్న గొట్లూరు గ్రామస్తులు



ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన 10వ వార్డు ప్రజలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- వివిధ వార్డుల నుంచి 84 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరిక

ధర్మవరం: మేనిఫెస్టోనే భగవద్గీతగా భావించి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా సీఎం వైఎస్‌జగన్ ప్రకటించిన మేనిఫెస్టో చరిత్రాత్మకమని ఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో 26వ వార్డు ఇన్‌చార్జ్ మేడాపురం సూరి ఆధ్వర్యంలో 40 కుటుంబాలు, గొట్లూరు నుంచి వైఎస్సార్‌సీపీ నేత గొట్లూరు మారుతి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, 10వ వార్డు నుంచి కౌన్సిలర్ పెణుజూరు నాగరాజు, నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, షహీన్‌షా ఆధ్వర్యంలో ఆరుగురు మైనార్టీల కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మేనిఫెస్టో ప్రజా సంక్షేమానికి అద్దం పడుతోందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే విధంగా అన్ని వర్గాలకు సమంగా సంక్షేమం అందించే విధంగా ఉందన్నారు. ముఖ్యంగా అమ్మఒడి సాయం పెంపు, నేతన్ననేస్తం పథకం కొనసాగింపు, రైతు భరోసా, వైఎస్సార్ చేయూత పెంపు తదితర వాటి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

**అలవిగాని హామీలతో బాబొస్తాడు జాగ్రత్త...**

గతంలో చంద్రబాబు పిట్టల దొరగా మారి 600కు పైగా హామీలను గుప్పించి వాటిలో కనీసం పది శాతం కూడా అమలు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. ఈసారి కూడా అలివిగాని హామీలతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండి వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

**బాధితుడికి పరామర్శ**

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శారదానగర్‌కు చెందిన సోషల్ మీడియా సైనికుడు, కేతిరెడ్డి అభిమాని జక్కా భార్గవ్ కొద్దిరోజుల క్రితం అపెండిక్స్ ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.

**సంక్షేమ ప్రదాత వెంటే మా పయనం**

బత్తలపల్లి: సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వెంటే తమ పయనం సాగిస్తామని లింగారెడ్డిపల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలోని బీజేపీ, టీడీపీకి చెందిన పది కుటుంబాలు, మాల్యవంతంకు చెందిన ఐదు కుటుంబాలు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తాము రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామాలలో పార్టీలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాలంటే తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగానూ, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీలో చేరిన వారిలో కలుగూరి కుళ్లాయప్ప, కలుగూరి రాజు, బొంతల ప్రతాప్, శివయ్య, రమేష్, పవన్, కల్లుమడి, వలకొండ రాజు, ఎస్.గంగన్న, మంకిని సూరీ, చెడిపోతుల గంగన్న, మాల్యవంతం గ్రామానికి చెందిన దాసరి రంగస్వామి, డక్కీ చిన్న కాటమయ్య, తిరుపాలు, మాలపాటి శేషయ్య, కుంటాల భూషణ ఉన్నారు.



లింగారెడ్డిపల్లి నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



మాల్యవంతం గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి

### ప్రజాసంక్షేమం జగనన్నతోనే సాధ్యం



గాండ్లపెంటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గాండ్లపెంట: ప్రజాసంక్షేమం జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నటరాజ్ వేరుశనగకాయల మిషన్ నుంచి కదిరి–రాయచోటి ప్రధాన రహదారి ఇరుపక్కల నుంచి ఆర్టీటీ కార్యాలయం వరకు , కటకంవారిపల్లి రోడ్లు పరిసర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్‌అహ్మద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి జక్కల నరసింహగౌడ్, మైనార్టీ కన్వీనర్ బహువుద్దీన్, హరిప్రసాద్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ మేకల నరసింహులు, ఫారుక్, పామిడి ఇక్బాల్, ఫకృద్దీన్, మైను, నాగరాజు, జిరాక్స్ రాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

### రేపు ఎన్నికల ప్రచారం

నల్లచెరువు: మండలంలోని తలమర్లవాండ్లపల్లి, పంతులచెరువు, తవళంమర్రి పంచాయతీలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ అనిత బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి ఆదివారం తెలిపారు. వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ హాజరవుతారన్నారు. ఉదయం 7 గంటలకు బందార్లపల్లి నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

# దోచుకోవడమే పరిటాల నైజం

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన పరిటాల సునీత నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యం. ఒక్క మంచి పని కూడా చేయకుండా రూ.వేల కోట్లను దోచుకుందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన రాప్తాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత మహిళలు ఎమ్మెల్యేకు హారతులతో స్వాగతం పలికారు. స్థానిక బస్టాండ్‌లో కనకదాసు, వాల్మీకి విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగన్‌మోహన్ రెడ్డి ఏదైనా హామీ ఇస్తే తప్పక నేరవేర్చుతారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా మెనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. రౌడీషీటర్లను అడ్డు పెట్టుకుని ప్రచారం చేసి.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి ఎన్నికల్లో గెలవాలనుకోవడం సునీత అవివేకానికి నిదర్శనమన్నారు. రాప్తాడును ఆదాయ వనరుగా మార్చుకుని రూ.కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు. మంత్రిగా ఉన్న సమయంలో కనీసం తాగు నీటి సమస్యను పరిష్కరించలేదన్నారు. దశాబ్దాలుగా అధికారాన్ని వెలగబెట్టినా సొంత మండలంలో పేరూరు డ్యాంకు నీరందించలేక పోయారని మండిపడ్డారు. గతంలో మంత్రిగా ఉన్న పప్పు లోకేష్ రాప్తాడులో జాకీ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి రూ.వంద కోట్లు విలువ చేసే భూమిని కేవలం రూ.3 కోట్లకు అమ్ముకున్నారన్నారు. ఆ తర్వాత కంపెనీకి పరిటాల కుటుంబానికి బేరాలు కుదరకపోవడంతో 2018 లోనే జాకీ పరిశ్రమ వెళ్లిపోయిందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందకుండా పరిటాల కుటుంబం అడ్డుపడిందని తెలిపారు.

**100 ఇళ్లను కూల్చేశారు..**

రాప్తాడులో 100 ఇళ్లను పరిటాల సునీత కూల్చివేయడం జరిగింది. వీరందరికీ జగనన్న కాలనీలో ఇళ్లను మంజూరు చేయించామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఐదేళ్లలో రాప్తాడును ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. నియోజకవర్గానికి 17 వేల ఇళ్లను తెచ్చుకున్నామని తెలిపారు. 17 వేల ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే 2 వేల బోర్లు వేయించామని గుర్తు చేశారు. పేరూరు డ్యాంకు నీళ్లు తెచ్చుకున్నామని వెల్లడించారు. బంగారు గనులు తెరిపించామని, 1350 మెగా వాట్ల అంటే దాదాపుగా రూ.7 వేల కోట్లు పెట్టుబడులు కేంద్ర ప్రభుత్వ సంస్థ జిందాల్ కంపెనీ ద్వారా తెచ్చుకున్నామన్నారు. నియోజకవ్గంలో 1350 మెగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఇప్పటికే 6 వేల మందికి ఉపాధి కల్పించుకున్నామన్నారు. గార్మెంట్ పరిశ్రమలకు ఆలమూరు జగనన్న కాలనీ దగ్గర 11.50 ఎకరాలు భూమి కేటాయించడం జరిగిందన్నారు.



రాప్తాడు రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**లక్ష ఎకరాలకు సాగు నీరిస్తాం..**

నియోజకవర్గంలో ప్రతి చెరువుకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. లక్ష ఎకారాలకు నీరు ఇచ్చేందుకు మూడు రిజర్వాయర్లను జగనన్న చొరవతో మంజూరు చేయించుకున్నట్లు పేర్కొన్నారు. మూడు రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయితే లక్ష ఎకరాలకు సాగు నీరు ఇస్తామని వెల్లడించారు. చెన్నేకొత్తపల్లి మండలంలో చిత్రావతి నదిలో వెల్దురి వద్ద వరదల్లో మునిగిపోతున్న పది మందిని హెలికాప్టర్ ద్వారా రక్షించి ప్రాణాలను సైతం కాపాడమన్నారు. కొవిడ్ సమయంలో కూడా వేల మందికి వైద్య సదుపాయం కల్పించామని పేర్కొన్నారు. కరోనా సమయంలో రెండు కోట్లతో ఆక్సిజన్ యంత్రాలు కొనుగోలు చేశామన్నారు. రాప్తాడు మండలంలో శాశ్వతంగా సాగు నీటి సమస్య తలెత్తకుండా తోపుదుర్తిలో డ్యాం నిర్మించి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే మండలా వ్యాప్తంగా తాగునీటి సమస్య పరిష్కరించేందుకు, మండలంలో 20 వేల ఎకరాలకు సాగు నీటిని అందించేందుకు తోపుదుర్తి రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నట్లు గుర్తు చేశారు. రిజర్వాయర్ నిర్మాణం కూడా రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. తోపుదుర్తిలో డ్యాం కట్టేందుకు 1400 ఎకరాలకు త్యాగం చేశామని, తోపుదుర్తిలో డ్యాం కడితే రాప్తాడు మండలం కోనసీమగా తయారవుతుందన్నారు. అదే డ్యాం నుంచి ప్రతి ఇంటికి పైప్‌లైన్ కూడా తీసుకువచ్చి తాగు నీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీగా బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గొర్రెలు, మేకల సొసైటీ చైర్మన్ పసుపుల నరసింహ గౌడ్, ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ గవ్వల పరంధామ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ నాయకులు పసుపుల ఆది, నాయకులు ఎల్ఐసీ వెంకటరాముడు, సాకే చంద్ర, జయన్న, చిరుతల నాగేంద్ర, గంజి అబి, పూజారి ఓలయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్య అవసరం

ధర్మవరం అర్బన్: విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యతో ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఆదివారం టెన్త్‌లో 594 మార్కులు సాధించిన విద్యార్థి, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన అభినందన సభకు నక్క వెంకటేశ్వర్లు, ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి, కార్యదర్శి సుధాకర్, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు హాజరయ్యారు. 594 మార్కులు సాధించిన నిత్యశ్రీకి రూ.10 వేలు, 592 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిన అనూషకు రూ.8 వేలు, పదో తరగతి పాస్ అయిన విద్యార్థులకు మెమెంటోలు అందించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, డ్రైవర్లు, క్లీనర్లు, ఆయాలు, సిబ్బందికి నగదు బహుమతులతోపాటు నూతన వస్త్రాలను అందించారు. పాఠశాల వ్యవస్థాపకులు మేడాపురం రామిరెడ్డి, కృష్ణమ్మ, కరస్పాండెంట్ నిర్మలా జయచంద్రారెడ్డి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాష్‌రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



టౌన్ ఫస్ట్ సాధించిన నిత్యశ్రీకి నగదు బహుమతి అందిస్తున్న అతిథులు

# కేతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని మహిళలను కోరుతున్న ఎమ్మెల్యే సోదరుడు

ముదిగుబ్బ: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం మల్లేపల్లి, రామిరెడ్డిపల్లి, దిగువపల్లి, తప్పెటవారిపల్లి, మద్దన్నగారిపల్లిలో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కుల, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బయపరెడ్డి, మాధవరెడ్డి, భాస్కర్, పాల్యం కృష్ణ, మధు, వెంగమునీ, రామక్రిష్ణ, వెంకటేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతి నిలయంలో గోవా సాంస్కృతిక శోభ

ప్రశాంతి నిలయం: గోవా సత్యసాయి భక్తులు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రశాంతి నిలయం నూతన శోభ సంతరించుకుంది. ఆదివారం సాయంత్రం సాయికుల్వంత్ సభా మందిరంలో సత్యసాయి మహాసమాధి చెంత గోవా కళాకారుల బృందం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏటా గోవా ప్రజలు సంప్రదాయం ప్రకారం వసంత రుతువుకు ముందు ఫాల్గున మాసంలో అందరికీ మేలు జరగాలన్న లక్ష్యంతో శిగ్మోత్సవ్ పేరుతో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా వారు సత్యసాయి మహాసమాధి చెంత చేపట్టిన ప్రదర్శన భక్తులు మైమరపింపజేసింది. అనంతరం భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

### నేడు మొటుకుపల్లిలో ఎన్నికల ప్రచారం

కదిరి అర్బన్: మొటుకుపల్లి పంచాయతీలో సోమవారం వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు కాళసముద్రం, ఉదయం 6 గంటలకు పట్టణంలోని 35వ వార్డులో ప్రచారం చేపట్టనున్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని మక్బూల్ కార్యాలయ వర్గాలు కోరాయి.

### అకౌంట్స్ తనిఖీకి హాజరుకండి

కదిరి అర్బన్: కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు రిధమ్‌భద్ద ఆధ్వర్యంలో జరిగే అకౌంట్స్ తనిఖీకి హాజరుకావాలని రిటర్నింగ్ అధికారి సన్నీ వంశీక్రిష్ణ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 30, మే నెల 6, 10వ తేదీల్లో అకౌంట్స్ తనిఖీ జరుగుతుందని తెలిపారు.

### ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం అర్బన్: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరోసారి రావాలంటే ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ తెలిపారు. పట్టణంలోని 21వవార్డు ఎస్‌బీఐ కాలనీలో ఆదివారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ధర్మవరంలో అభివృద్ధి చేసిన కేతిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అర్హులందరికీ కుల, మత, పార్టీలకతీతంగా పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తె ఆదిలక్ష్మి, ఎర్రగుంట భాగ్యలక్ష్మి, రమాదేవి, నాయకులు కత్తె పెద్దన్న పాల్గొన్నారు.

### కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



గాయపడిన నారాయణప్ప

మదనపల్లె: కారు ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన ఆదివారం అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలంలో జరిగింది. సత్యసాయి జిల్లా కదిరి మండలం సామలగుంది గ్రామానికి చెందిన నారాయణప్ప (48), మదనపల్లె మండలం బెంగళూరులోని వేంపల్లి క్రాస్ వద్ద టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం అంగడి సరుకుల కోసం మదనపల్లెకు వచ్చి తిరిగి వెళుతుండగా, మార్గమధ్యంలో.. విజయ డెయిరీ వద్ద బెంగళూరు నుంచి మదనపల్లె వైపు వస్తున్న మారుతి సుజుకి స్విఫ్ట్ కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో నారాయణప్ప ఎగిరి అవతలపడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ వాహనంలో మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బాధితున్ని తిరుపతికి రెఫర్ చేశారు. తాలూకా పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

### వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

రాప్తాడు: రాప్తాడుకు చెందిన టీడీపీ నాయకులు అమర్ నాథ్, నరసింహులు టీడీపీని వీడారు. ఆదివారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు.